# మినీ కథ



# ఖరీదైన స్నేహం

కొజ్జా హానిత్

''ఏమిరా నికిల్?! నిన్న పెళ్ళిచూపులకు వెళ్ళి ఒక అమ్మాయిని చూసి వచ్చావట కదా! ఎక్కడ మేము ఎగరేసుకుపోతామో అన్న భయంతో మమ్మల్ని తీసుకెళ్ళలేదు. కనీసం పెళ్ళికూతురు ఎలా వుందో వర్ణించి అయినా చెప్పరా! చూడక పోయినా విని ఆనందిస్తాం'' అన్నాడు అనిల్ ఆసక్తిగా. ''నీకు ప్రతిదీ తొందరేరా అనిల్, వాడిని ఒక్కసారే ఉక్కిరిబిక్కిరి చేయకు. గురుడు వెళ్ళేటప్పుడు అమీర్‌ఖాన్‌లా అందంగా, సల్మాన్‌ఖాన్‌లా స్టయిల్‌గా ట్రిమ్‌గా తయారై హుషార్‌గా వెళ్ళిన వాడు, గాలి తీసిన బెలూన్‌లా వచ్చాడు— ఏదో బెడిసికొట్టినట్లుంది. పిల్ల వెనుక వచ్చే మూట ఏమైనా బరువు తక్కువగా వుందంటావా?'' అని లాపాయింట్ తీసాడు సునీల్. ''పిల్ల ఆస్తి పరంగా చూస్తే మనవాడు విష్ణుమూర్తి అయినట్లే నటరా. నౌకర్లు, చాకర్లు, కార్లు, అబ్బో ఎన్నో రాజభోగాలు తెచ్చే అమ్మాయిని కొట్టేసి, కోటీశ్వరుడైపోయే కుబేరా ఎందుకురా నీకు! ఈ బేల'' అన్నాడు నాటకీయంగా కమల్.'' ''పిల్ల ఫేస్— నువ్వు కలలు కనే కన్య అప్సరసలా లేదా?'' క్వశ్చన్ వేసాడు విమల్. ''పొండిరా రాస్కెల్స్, మితోటి వాడిని, ఇలా ప్రశ్నలతో ఏడిపిస్తారంటరా? పిల్లా బాగుంది, పిల్ల వెనుక పీలునామా బాగుంది. ఎటొచ్చీ నా బాధ మాత్రం మీకు అర్థం కాదురా. పెళ్ళి కూడా సెటిల్ అయిపోయింది. పెళ్ళి ఇంకా నాల్గు. రోజుల్లోనే మీరందరూ రావాలిరా అని చెప్పాడు విసుగ్గా విరక్తిగా నికిల్. ''మనవాడిలో పెళ్ళి అన్నా, ఆడపిల్లలను ఏడిపించడం. వాళ్ళకు నిక్‌నేమ్స్ పెట్టడం అన్నా ఎంతో హుషారుగా? తీరా మేరేజ్ అనే సరికి మన్నుతిన్న పాములా అయిపోయాడే కారణం ఏమిటబ్బా?'' అన్నాడు అనిల్. ''ఏమైనా కాలు వంకరా చేయి వంకరా, అదీ కాక కోయిల రంగా, అసలు నీలోని హుషార్‌ని మింగేసిన విషయం ఏమిటో చెప్పరా? నీ ఫ్రెండ్స్‌మి చేయగలిగింది చేస్తాం. నీకు ఇష్టం లేకుండా ఆస్తికోసం మీ నాన్న బలవంతంగా ఈ పెళ్ళి నీకు చేస్తుంటే చెప్పు. ఏదో ట్రిక్‌తో తప్పిద్దాం! అన్నాడు నికిల్‌తో సునీల్. ''ఏమీ చేయవద్దు మీరెవరు. నాకు ఇష్టమైయ్యే ఈ పెళ్ళికి ఒప్పుకున్నాను. మీరు అనుకున్నట్లు ఏ డిఫెక్ట్స్ లెవు! ఐ యామ్ వెరీ హేపీ! ఇంకేదైనా మాట్లాడండి ఈ టాపిక్ వదిలేసి'' అన్నాడు హుషార్ తెచ్చుకుంటూ నికిల్ అలా మాట్లాడినా ఏదో వుంది? అన్న అనుమానం స్నేహబృందంలో వుంది.

అది కనబడనీయకుండా ''బ్రదర్ నువ్వు పెళ్ళి చేసుకొని వెళ్ళిపోతే అమ్మాయిలను ఎవరు ఏడిపిస్తారు. ఎవరు నిక్‌నేమ్స్ పెడతారురా? నికిల్, ముఖ్యంగా ''ఎన్నికోట్ల ఆస్తి ఇచ్చినా నిన్ను పెళ్ళిచేసుకునే బడుద్దాయి ఈ భూమి మీద దొరకదు. వేరే లోకం చూసుకో పాప అని పర్వతం పైజా శైలజని ఎవరు ఏడిపిస్తారురా ఇక. నువ్వు వెళ్ళిపోతే ఆ చిన్న పర్వతాన్ని పలకరించే నాథుడే వుండడు కదా? అని వాపోయాడు కమల్. ''నేను వెడుతున్నాను, మీరందరు పెళ్ళికి రావాలి'' అని చెప్పి చటుక్కున లేచి వెళ్ళిపోతున్న అనిల్‌ని చూసి ఆశ్చర్యపోయారు మిత్రమండలి. పిలుపు సరి లేకపోయినా ఫ్రెండ్ పెళ్ళికి వెళ్ళకుండా వుండలేక వెళ్ళారు అందరూ. ''పెళ్ళి కూతురుని తీసుకు రండి'' అన్న పురోహితుడి గొంతు వినిపించి స్నేహబృందం ఆసక్తిగా మండపం వైపు చూసారు.

అంతే హతాశులైయారు నల్గురు మిత్రులు. అందరిలో విమల్ తేరుకొని ''అందుకే అంటారురా డబ్బుకు లోకం దాసోహం అని. నికిల్ ఆ డబ్బు కోసమేగా ''కోట్లు ఇచ్చినా సేల్ కావు'' అని ఏడిపించిన అమ్మాయిని, 'చిన్నపర్వతం' అని నిక్‌నేమ్ పెట్టిన అమ్మాయినే ఇప్పుడు పెళ్ళి చేసుకుంటున్నాడు. ఆ రోజు ఈ అమ్మాయిని ఏడిపిస్తుంటే ఆనందించాము. కాని ఇప్పుడు జాలివేస్తుందిరా, ఈ డబ్బు మనిషికి భార్య అవుతున్నందుకు'' అన్నాడు అసహ్యం ధ్వనిస్తున్న కంఠంతో విమల్. ''అందుకేరా వీడి భాగోతం అంతా తెలుస్తుందనే మనల్ని పిలవడం ఇష్టం లేక అలా విసుగుపోయాడు దేనికో అనుకొని మనం బాధపడం, ఇలాంటి డబ్బు మనిషితో కటీఫ్ చేసుకోవడం మేలు పదండిరా'' అన్నాడు సునీల్ కోపంగా. అతనిని అనుసరించారు స్నేహితులు.

మినీ కథ